నేటినుంచి వనదేవతల జాతర

- శ్రీ సమ్మక్క, సారలమ్మ గద్దెల ముస్తాబు
- అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రాంగణంలో వెలిసిన దుకాణాలు



పడమటనర్సాపురంలో శ్రీసమ్మక్క–సారలమ్మ గద్దెల ముఖద్వారం

జూలూరుపాడు: పడమటనర్సాపురం గ్రామంలో చిలకలగుట్ట వద్ద కొలువై ఉన్న శ్రీ సమ్మక్క–సారలమ్మ దేవతల జాతర బుధవారం ప్రారంభం కానుంది. జాతర నిర్వాహణ కమిటీ, కులపెద్దలు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో నాలుగు రోజులు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 14 – 17 వరకు నాలుగు రోజులు పాటు జరిగే జాతరకు శ్రీ సమ్మక్క–సారలమ్మ దేవతల గద్దెలను ముస్తాబు చేశారు. 24 ఏళ్ల క్రితం వేసవికాలంలో గుట్టపై నుంచి నీళ్ల జాలు వారడంతో గ్రామంలోని ఆదివాసీ గిరిజనులు శ్రీ సమ్మక్క–సారలమ్మ దేవతల మహిమ వల్లనే జరిగిందని నమ్మకంతో ఆనాటి నుంచి వన దేవతలకు పూజలు చేయడం ప్రారంభించారు. ఆ మరుసటి ఏడాది ఆదివాసీలంతా కమిటీగా ఏర్పడి దేవతలకు గద్దెలను నిర్మించారు. ప్రతీ రెండేళ్లకోసారి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవతలుగా ప్రజల్లో విశ్వాసం పెరగటంతో ఆ ప్రాంతంలోని ప్రజలు నిత్యం దేవతులకు పూజలు చేస్తున్నారు. మండల ప్రజలతోపాటు, పరిసర మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలివస్తారు.

మేడారం జాతరకు ముందుగా ప్రతీసారి నిర్వహించడంలో భాగంగా జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు, కులపెద్దలు సర్వసిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణంలో వ్యాపారులు పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బంగారం(బెల్లం) కోసం ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. 14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు పుట్ట బంగారం తెచ్చి, సాయంత్రం 4 గంటలకు శ్రీసారలమ్మ దేవతను వనంలో నుంచి తీసుకొని వచ్చి గద్దెపై ప్రతిష్ఠాపనం చేయడంతో జాతర ప్రారంభం అవుతుంది. 15వ తేదీ ఉదయం 10 గంటలకు వన మహోత్సవం, సాయంత్రం 4 గంటలకు శ్రీసమ్మక్క దేవతను వనంలోని నుంచి గద్దెపైకి తీసుక రావడం జరుగుతుంది. 16న భక్తులు వనదేవతలకు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈనెల 17వ తేదీ శనివారం వనదేవతలు తిరిగి వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.



వనదేవతల గద్దెలు

ఆదివాసీల జాతర



ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలతో శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జాతర ఘనంగా నిర్వహిస్తాం. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి వన దేవతల గద్దెలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని, దేవతల అనుగ్రహం పొందాలి.

– కట్రం నరసింహారావు,
ఆలయ పూజారి, పడమటనర్సాపురం

మేడారం జాతరతో పెరిగిన గొర్రెలు, మేకల ధరలు

పాల్వంచరూరల్: రెండు సంవత్సరాలకోసారి మేడారం జాతరతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గొర్రె, మేకపోతుల ధరలు భగ్గుమంటున్నాయి. ధరలను చూసి కొనుగోలు దారులు వామ్మో అంటున్నారు. జాతరలో వనదేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు అధిక శాతం గొర్రె, మేకపోతులను తీసుకెళ్లి వనదేవతలకు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీ. దీంతో వాటికి డిమాండ్ పెరిగింది. మరికొంతమంది వ్యాపారులు వందల సంఖ్యలో ముందుగానే గొర్రె, మేకపోతులను కొనుగోలు చేసుకుని మేడారానికి తరలించి అక్కడ జాతరలో అధిక ధరలకు విక్రయించడంతో గ్రామీణ ప్రాంతాల్లో విపరీతంగా ధరలు పెరిగిపోయాయి.

ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ: పట్టణంలోని పాత పాల్వంచలో చింతల చెరువు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రూ.10కోట్ల వ్యయంతో ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. కొత్వాల మాట్లాడుతూ... ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రైతుల యాసంగి పంటను నిలిపివేసారని, పనుల్లో జాప్యం జరిగితే రెండో పంట కూడా వేయలేక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పాత పాల్వంచలో మంచినీటి సరఫరాలో అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేశ్, ఇరిగేషన్ ఏఈఈ బానోతు మంగునాయక్, చిట్యాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల, మాదిగల వర్గీకరణ.. చట్ట విరుద్ధం

ఇల్లెందు: అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా మాల, మాదిగలను విడదీయటం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు ఇల్లెందు డివిజన్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య మాట్లాడుతూ... కొన్ని రాజకీయ పార్టీలు తమ పబ్బం గడుపుకునేందుకు వర్గీకరణను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. మాల మాదిగలను వీడదీయొద్దని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి సునీల్, బీఎస్ గోపాల్, పండుగ ప్రసాద్, బాబూరావు, తోకల రవి, బాణాల శ్రీనివాస్, సందాప్రవీణ్, సల్మాన్, మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ప్రథమ బహుమతి



హరేంద్రనాథ్‌ను అభినందిస్తున్న
హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు

జూలూరుపాడు: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పోటీల్లో జూలూరుపాడు హైస్కూల్ విద్యార్థి హరేంద్రనాథ్ వార్దేయ ప్రథమ బహుమతి సాధించాడు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో వివిధ పోటీలు నిర్వహించారు. జూలూరుపాడు హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సీహెచ్ హరేంద్రనాథ్ వార్దేయ సుస్థిర భవిష్యత్‌కు సైన్స్ అనే అంశంపై జరిగిన కవితల పోటీల్లో చెట్టు పాముఖ్యతను తెలిపే కవిత రాసినందుకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందడంతోపాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం స్థానిక హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో హరేంద్రనాథ్ వార్దేయను హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి చదువుకోవాలని ఎస్‌ఏ పరీక్ష మూల్యాంకన తనిఖీ అధికారి కళ్యాణ్‌శర్మ అన్నారు. మంగళవారం రామవరం సుభాష్‌చంద్రబోస్ నగర్‌లోని మోడ్రన్ ఇక్రా పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఎస్‌ఏ పరీక్షలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో పదో తరగతి అతి ముఖ్యమైన మెట్టు అని అన్నారు. మిగిలిన సమయాన్ని ప్రణాళికాబద్ధంగా, సబ్జెక్ట్‌ల వారీగా చదువుకుని మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. తారాచంద్, వీరబాబు, పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్, హెచ్‌ఎం పర్వీన్ సుల్తాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకంతో ఉత్తమ ఫలితాలు



మాట్లాడుతున్న అభిజిత్

పాల్వంచరూరల్: జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు చదువుతూనే తమ దత్తత గ్రామాల్లోని పాఠశాల్లోని విద్యార్థులకు బోధించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించాలని స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు అభిజిత్ అన్నారు. మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం జాతీయ సేవా పథకం యూనిట్ వలంటీర్లు పిల్లల కోసం సేవా కార్యక్రమం అమలు ఏవిధంగా పనిచేస్తుందో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఎన్జీఓ టీమ్ సందర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.చిన్నప్పయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వహకులు అభిజిత్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ఉన్నత విద్యలో జాతీయ సేవా పథకం ద్వారా అమలు చేస్తున్న తీరును పరిశీలించామన్నారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు వారంలో ఒకరోజు డిగ్రీ విద్యార్థులచే బోధించే అంశాలు, మెళకువలను వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.పూర్ణచందర్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు రోమీల ఆత్ర తదితరులు పాల్గొన్నారు.

15న మహాభోగ్ బండారో, సద్భావన్ సభ

టేకులపల్లి: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా 15న మండల కేంద్రంలోని సేవాఘడ్ వద్ద గల సేవాలాల్ ఆలయం వద్ద జరిగే ప్రత్యేక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త, చైర్మన్ భూక్యా గన్యా నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు సేవాలాల్ ఆలయం వరకు శోభాయాత్ర, 11 గంటలకు మహాభోగ్ బండారో, 11.30కు నైవేద్య ప్రసాదము, 12 గంటలకు సద్భావన సభ, అన్నదానం, బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

రైతులపై కాల్పులు గర్హనీయం

ఇల్లెందు: హక్కుల సాధన కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు జరుపటం హేయమైన చర్య అని ఎన్డీ చంద్రన్న వర్గం ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు జే.సీతారామయ్య అన్నారు. మంగళవారం మాట్లాడుతూ... పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

క్లుప్తంగా

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సుజాతనగర్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అమ్మ ఫౌండేషన్ క్యాలెండర్లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతుకూరి ధర్మారావు ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కసనబోయిన భద్రం, వీరాపురం రాంలక్ష్మణ్, రామనాథం, బానోత్ కోటేష్, అజ్మత్ పాషా, సంగు యాలాద్రి, బీరెల్లి వీరభద్రం పాల్గొన్నారు.

అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో..

నవభారత్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం విటల్‌రావు మెమోరియల్ కార్యాలయంలో మంగళవారం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు బరిగెల భూపేష్, ఎస్కే ఖయ్యూం 2024 క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సల్మాన్, వెంకట్, జాకీరా, శ్రీను, అస్లాం, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

డీపీఓకు సన్మానం



డీపీఓ రమాకాంత్‌ను సన్మానిస్తున్న ఎంపీఓలు

చుంచుపల్లి: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో హనుమకొండ జిల్లాకు వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్‌ను ఎంపీఓల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో గ్రామ పంచాయతీలను సమర్థవంతంగా నడిపిస్తూ, జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో నిలిపారన్నారు. కార్యక్రమంలో మన్నే శ్రీనివాసరావు, జీఎల్‌జీ గాంధీ, గుంటి సత్యనారాయణ, బద్ది రామకృష్ణ, పల్నాటి వెంకటేశ్వర్లు, బత్తిన శ్రీనివాసరావు, నారాయణరావు, భూక్యా శ్రీను, ఖాన్, శభాన, సునీల్ కుమార్, వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, రామారావు, చిరంజీవి, ముత్యాలరావు, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కో డైరెక్టర్‌కు ...



లక్ష్మయ్యను సన్మానిస్తున్న
అసోసియేషన్ నాయకులు

పాల్వంచ: టీఎస్ జెన్‌కో డైరెక్టర్ (థర్మల్) బి.లక్ష్మయ్యను పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. మంగళవారం కేటీపీఎస్ 7వ దశ సీఈ కార్యలయంలో డైరెక్టర్‌ను కలిసి అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఈలు పి.వెంకటేశ్వరరావు, ఎం.ప్రభాకర్‌రావు, ఎం.శ్రీనివాసబాబు, ఎస్ఈలు రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, అసోసియషన్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఎస్.సీతారామిరెడ్డి, డి.వేణుగోపాల్, డి.శ్యాంసుందర్‌రావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందు: నల్లగొండలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యాన నిర్వహించిన సభకు ఇల్లెందు నుంచి భారీగా తరలివెళ్లారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో.. నాయకులు రంగనాథ్, దేవీలాల్ నాయక్, ఎర్రబెల్లి కిష్టయ్య, పీవీ కృష్ణారావు, రాజేష్, నబీ, చాగర్ల సంతోష్, రవితేజ, చాంద్‌పాషా, సర్దార్, శ్రీకాంత్, రాజశేఖర్ వెళ్లారు.

కేసు నమోదు

పాల్వంచ: వెనక వాహనం హారన్ కొట్టడంతో ఆటో డ్రైవర్ వెనక్కి చూడడంతో ఆటో బోల్తా పడి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు... కేటీపీఎస్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ దాసరి శ్రీనివాస్ ఫిబ్రవరి 1న ఆటో నడుపుకుంటూ నవభారత్ వైపు వెళ్తున్న క్రమంలో అయ్యప్పగుడి సమీపంలో వెనక నుంచి ఒక్కసారిగా పెద్ద సౌండ్‌తో హారన్ రావడంతో వెనక్కి తిరిగి చూశాడు. ఈ క్రమంలో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో డ్రైవర్ రెండు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. మంగళవారం శ్రీనివాస్ తండ్రి వెంకన్న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రాము కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన



రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీఓ నిర్మలాజ్యోతి

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు–1, పాపకొల్లు–2, పాపకొల్లు–3, బచ్చలకోయగూడెం మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్టు సీడీపీఓ నిర్మలాజ్యోతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రాలకు ఆకర్షణీయమైన రంగులు, గోడలపై బొమ్మలు, తెలుగు, ఆంగ్ల అక్షరమాల, అడవి జంతువులు, పక్షులు, కూరగాయల చిత్రపటాలు, పిల్లల ప్లే మెటీరియల్‌ను పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లు, స్టాక్‌ను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని, సమయపాలన పాటించాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం..



గేట్‌వాల్వ్‌ను పరిశీలిస్తున్న డీఈ శివయ్య

జూలూరుపాడు: గుండెపుడి గ్రామ పంచాయతీ సేవ్యా తండాలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని మిషన్ భగీరథ (ఇంట్రావిలేజ్) డీఈ శివయ్య అన్నారు. సేవ్యా తండాలో తాగునీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు దుద్దుకూరి సుమంత్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తాగునీటి సమస్య పరిష్కరించాలని మిషన్ భగీరథ డీఈ శివయ్యను ఆదేశించారు. దీంతో డీఈ శివయ్య మంగళవారం తండాను సందర్శించి, ఓవర్ హెడ్ ట్యాంకు, గేట్‌వాల్వ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ.. గేట్ వాల్వ్ మరమ్మత్తులు చేపడితే తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, తక్షణమే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంచర్ల హరీష్, సెక్రటరీ హారిక, మెకానిక్ బాపనయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌ను రద్దు చేయండి



మాట్లాడుతున్న ఎస్టీ నాయకులు

పాల్వంచ: డీఎంహెచ్ఓ శిరీష డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని లేని పక్షంలో ఈనెల 19న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని గోండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాశ్ దొర, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక నవభారత్‌లో ఎస్టీ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో 66 జీఓను అమలు చేయాలని, ఎస్‌సీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల పెయింటింగ్ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలన్నారు. 2023 జనవరి 13న భద్రాచలంలో అడిషనల్ డీఎంహెచ్ఓ ట్రైబల్ శాఖలో జరిగిన స్టాఫ్ నర్సుల నియామకాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుమార్ నాయక్, బాలాజీ నాయక్, సంతోష్ నాయక్, మురళీ, అజయ్, రవీందర్, మురళీ, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపర్చాలి



ఇల్లెందురూరల్: మొండితోగులో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది



సుజాతనగర్‌లో చెత్త తొలగిస్తున్న కార్మికులు

ఇల్లెందురూరల్: గ్రామాలలో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపర్చేందుకు కార్యదర్శులు, సిబ్బంది శ్రమించాలని ఎంపీఓ చిరంజీవి సూచించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. గ్రామంలోని అన్ని వీధులను శుభ్రం చేయడంతోపాటు రహదారి వెంట ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. అన్ని మురుగు కాలువలను శుభ్రం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సుజాతనగర్: మండలంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వీధుల్లో చెత్త తొలగింపు, రోడ్లపై నీరు నిల్వకుండా గుంతల పూడ్చివేత, మురుగుకాల్వల్లో సిల్ట్ తొలగింపు తదితర పనులు చేస్తున్నారు.

సుజాతనగర్ మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పలు వీధుల్లో మంగళవారం చెత్త తొలగించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మి పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.నరేందర్, కార్మికులు కూరపాటి లక్ష్మణ్, కాంతారావు, భాస్కర్, సత్యం, నరేష్, కత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశం నేటికి వాయిదా

పాల్వంచరూరల్: పెద్దమ్మగుడి సముదాయంలో నిర్మాణం జరిగిన శివాలయ ప్రతిష్ఠ కోసం మంగళవారం పాలకవర్గం, స్థానిక గ్రామప్రజలతో జరగాల్సిన సమావేశం బుధవారం నాటికి వాయిదా వేసినట్లు ఈఓ ఎన్.రజనీకుమారి తెలిపారు.

దాడి అమానుషం

ఇల్లెందు: అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ గుప్త మీద దాడి అమానుషమని పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, పుల్లూరు సతీష్‌కుమార్‌లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. అరుణగుప్తకు యావత్ ఆర్యవైశ్య సమాజం అండగా నిలవాలని కోరారు. జనార్ధన్, సుబ్బారావు, మధు, సైఫా రాజశేఖర్, పాల్గొన్నారు.

చిరంజీవికి శుభాకాంక్షలు

పాల్వంచ: కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం మంగళవారం చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సంఘాన్ని అవమానించొద్దు

ఇల్లెందు: ఐఎన్‌టీయూసీ యూనియన్‌లోకి వలసవాదులు చేరి యూనియన్‌ను, జనరల్ సెక్రెటరీని అవమానిస్తున్నారని నాయకులు జి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లెందులో మాట్లాడుతూ... జనక్‌ప్రసాద్ వేసిన కమిటీలన్నీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, మంత్రుల సూచనల మేరకు వేసినట్లు చెప్పారు. కమిటీలను రాద్ధాంతం చేయటం తగదన్నారు. యూనియన్‌పై అబాండాలు మానుకోవాలన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

ఇల్లెందు: ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి దేవరకొండ శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య కోరారు. మంగళవారం ఇల్లెందులోని జేకే ఏరియాలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాంబ, శ్రీనివాసాచారి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఈనెల 16న కార్మిక, కర్షకుల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలనీ ఆటో, లారీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు లకావత్ నరేష్, కార్యదర్శి గుగులోతు మదార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని దాసు తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు, కర్షకులకు నష్టం వాటిల్లే జీఓలను తెచ్చిందని, పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ప్రధాని మోదీ కుట్రలు చేస్తున్నాడని దీన్ని ప్రతీఒక్కరు వ్యతిరేకించాలన్నారు. సమ్మెలో అన్నివర్గాలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రవి, బానోతు నవీన్, బానోతు అశోక్, కే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: ఈనెల 16న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని మర్రిగూడెం గ్రామంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహిస్తున్న సమ్మెకు అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, జటంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కుపాదం మోపిక మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు అన్నారు.

ఈనెల 16న జరపతలపెట్టిన సమ్మె, బంద్ వాల్‌పోస్టర్లను అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందన్నారు. రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందన్నారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.



ఇల్లెందురూరల్: ప్రదర్శన నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ కార్యకర్తలు



టేకులపల్లి: దాసుతండాలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కార్మికులు



సింగరేణి(కొత్తగూడెం): వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు